

సముద్రపుచేపలు

సంప్రదించాల్సిన నెంబర్ 93813 43925

Sea food.. Salmon, Tuna, Cod, Tilapia, Snapper, Shrimp, Lobster, Crab available

linga frozen food, bhatti savargav road, adilabad.



# ఈకాలం

THE HONEST TELUGU DAILY





పచ్చిరొయ్యలు

సంప్రదించాల్సిన నెంబర్ 93813 43925

Sea food.. Salmon, Tuna, Cod, Tilapia, Snapper, Shrimp, Lobster, Crab available

linga frozen food, bhatti savargav road, adilabad.



మంగళవారం 20-01-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :81 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల


# మేడారంలో గద్దెల పునఃప్రారంభం

**కటుఉంబంతో కలసి పాల్గొన్న సిఎం రేవంత్**



ములుగు,జనవరి19(ఆర్ఎన్ఎ): మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు..

## స్వయంగా స్వాగతం పలికిన మోదీ



- **ఘన స్వాగతం:** యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఢిల్లీ పర్యటనకు రాగా, ప్రధాని మోదీ స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.
- **స్వల్పకాలిక పర్యటన:** విదేశాంగ శాఖ సమాచారం ప్రకారం, అల్ నహ్యాన్ ఢిల్లీలో కేవలం రెండు గంటలు మాత్రమే గడపనున్నారు.
- **చర్చాంశాలు:** ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ మరియు ఇంధన రంగాల్లో పరస్పర సహకారంపై నేతలు చర్చలు జరపనున్నారు.
- **వ్యూహాత్మక ప్రాధాన్యత:** పశ్చిమ ఆసియాలో (ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు, గాజా సంక్షోభం, యెమెన్ అంశం) అస్థిర పరిస్థితులు నెలకొన్న వేళ ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఢిల్లీ: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే ఢిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది.

"సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. పేజి 2లో

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

- పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం
- 8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే
- కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం
- మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ




సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, పేజి 2లో ▶

## జ్యూరిక్‌లో మంత్రి నారా లోకేశ్‌కు ప్రవాసాంధ్రుల ఘనస్వాగతం




# ఏడాదిన్నరలో రూ.23.5లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి: లోకేశ్



జ్యూరిక్: తెలుగువారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ మంత్రి లోకేశ్ ఆకాంక్షంచారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. "సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు" అని లోకేశ్ అన్నారు.

# భారత్ కోకింగ్ కోల్ బంపర్ లిస్టింగ్..

# ఇన్వెస్టర్లకు డబుల్ బొనాంజా




- **బంపర్ లిస్టింగ్:** ఐపీఓ (ఇష్యూ) ఇష్యూ ధర రూ. 23 కాగా, స్టాక్ మార్కెట్‌లో దాదాపు 96.5% ప్రీమియంతో (సుమారు రూ. 45 వద్ద) లిస్ట్ అయ్యింది.
- **రెట్టింపు లాభం:** షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లకు మొదటి రోజే దాదాపు రెట్టింపు లాభం లభించింది.

ఢిల్లీ: ప్రభుత్వరంగ సంస్థ కోల్ ఇండియా అనుబంధ సంస్థ భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్‌లోకి బంపర్ ఎంట్రీ ఇచ్చింది. ఇష్యూ ధర రూ.23 కాగా.. 96.5 శాతం ప్రీమియంతో లిస్టయ్యింది. బీఎస్ఈలో 96.56 శాతం ప్రీమియంతో రూ.45.21 వద్ద లిస్ట్ కాగా.. ఎన్ఎస్ఈలో 95.65 శాతం ప్రీమియంతో రూ.45 వద్ద లిస్టింగ్‌కు వచ్చింది. అంటే ఐపీఓలో షేర్లు అలాట్ అయినవారు దాదాపు రెట్టింపు ప్రతిఫలం పొందారన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.19,456.965 కోట్లుగా తేలింది.

భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ రూ.1,071 కోట్ల ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.21-23గా కంపెనీ నిర్ణయించింది. 2026లో మెయిన్‌బోర్డు కేటగిరీలో ఐపీఓకు వచ్చిన తొలి కంపెనీ కాగా.. ఆరంభమైన కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. చివరిరోజు నాటికి రూ.1.17 లక్షల కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 146.81 రెట్ల స్పందన అందుకుంది. పేజి 2లో

# డ్రైవర్‌కు ఫిట్స్.. ఆర్టీసీ బస్సు బోల్తా



గరివిడి: విజయనగరం జిల్లా గరివిడి మండలం అప్పన్నవలస వద్ద సోమవారం ఓ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. రాజాం నుంచి పల్లెవెలుగు బస్సు విజయనగరం వస్తోంది. ఈ క్రమంలో డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది.

ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులకు తీవ్రగాయాలు, మరికొందరికి స్వల్పగాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో డ్రైవరు కండక్టర్‌తో కలిపి 87 మంది ఉన్నారు. డ్రైవర్ అప్పల గురువులు ఇప్పటికీ అపస్మారక స్థితిలో ఉన్నారు. ప్రమాద స్థలాన్ని చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు, సీఐ శంకరరావు, గరివిడి ఎస్సై లోకేశ్వరరావులు పరిశీలించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రియుడితో కలిసి భర్త హత్య.. భార్య సహా ముగ్గురు నిందితులు అరెస్టు




## ప్రయాణికుల ఫిర్యాదుపై స్పందించిన మంత్రి మండిపల్లి



# సంపాదకీయం

## జాషువా అడుగుజాడల్లో మధురకవి మల్లవరపు

కవి హృదయానికి అనివార్యంగా అమ్మతనం ఉండాలి. అమ్మ బలవర్ధకమూ జీర్ణయోగ్యమైన ఆహారాన్ని మాత్రమే బిడ్డకు అందించినట్లుగా కవి కూడా సమాజానికి అవసరమైన తాత్త్వికస్ఫూర్తిని పాఠకవిధేయంగా కవిత్వంలో ప్రబోధించాలి. వేమన నుండి గద్దర్ వరకూ అనేకమంది మహాకవులు ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించి సాహిత్యానికి సమున్నత విలువనూ విస్తృతినీ సమకూర్చారు. ఇదే ఎరుకతో జాషువా లాంటి కవులు పద్యకవిత్వాన్ని మరోమలుపు తిప్పారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో జాషువా మార్గంలో మడమ తిప్పకుండా పయనించిన సాహితీమూర్తుల్లో విశిష్టకవి మల్లవరపు జాన్.

జాన్ పేరు ఈ తరం వచన కవులకు పరిచయం లేకపోవచ్చు. దివాకర్ల వెంకటావధాని, విశ్వనాథ సత్యనారాయణ, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, కరుణశ్రీ, సినారె, బోయి భీమన్న, కొలకలూరి ఇనాక్, నాగభైరవ కోటేశ్వరరావు, బేతవోలు రామబ్రహ్మం వంటి సుప్రసిద్ధ కవి పండితులకు మాత్రం నులివెచ్చని రాగిముద్ద లాంటి ఆయన పద్యకవిత్వం పరమ ఇష్టం. "తేనెలూరు తెల్గు తీరు గనుంగొన కోర్కె వొడమువారు" మల్లవరపు జాన్ కావ్యాలను పరిశీలించమని తుమ్మల సీతారామమూర్తి రసహృదయులకు పిలుపునిచ్చాడు. "జాన్ పద్యం మాధుర్యగుణ భూయిష్ఠమైన"దని 'అతుకుల బ్రతుకులు' కావ్య పీఠికలో దాశరథి కితాబిచ్చాడు.

'మధురకవి'గా ప్రఖ్యాతిగాంచిన మల్లవరపు జాన్ 1927 జనవరి 22న ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఒంగోలు తాలూకా చీమకుర్తిలో దావీదు, రత్నమ్మ దంపతులకు జన్మించాడు. "చెప్పులు కుట్టి జీవనము సేయు కుటుంబము నందు బుట్టి, చిన్నప్పటి నుండి శారద పదార్చన జేసితి" అని ఈ కవి చెప్పుకున్నట్లుగానే-- అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, కఠోర కృషితో జ్ఞానార్జన చేసి, ఉద్దండ పండితులను ఢీకొని, ప్రభావశీలమైన పద్యకవిగా జాన్ రాణించాడు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన జాన్ తర్వాత ప్రథమశ్రేణి తెలుగు పండితుడై వందలాదిమంది శిష్యులకు భాషా సాహిత్యాను బోధించి, ఉత్తమ గురువుగా ప్రకాశంజిల్లాలో పేరు గాంచాడు.

ప్రారంభ దశలో ముత్యాల సరాల శైలిలో గేయ కవిత్వం రాశాడు. ఒంగోలులోని శఠగోపనాచార్యుని సహకారంతో సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాలను, పంచకావ్యాలను అధ్యయనం చేసి, పద్యకవిత్వం వైపు కలం సారించాడు. పౌరాణిక పద్య నాటకాల ప్రభావంతో క్రైస్తవ ఇతివృత్తం నేపథ్యంలో జాన్ రాసిన 'సాంసన్ డెలీల' (1967) పద్యనాటకం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చింది. 'విశ్వప్రకాశం' (1973), 'అతుకుల బ్రతుకులు' (1981), 'కాంతిరేఖలు' (1987), 'సూక్తిశతకం', 'సరసవినోదిని' (1991), 'చిరస్మరణీయులు' (1993), 'భావ విపంచి' (1996), 'పుణ్య పురుషుడు' (2005) వంటి ఖండకావ్యాలతో, కృతులతో మల్లవరపు జాన్ ఆధునిక పద్య కవిత్వంలో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నాడు. మైసూరు తదితర విశ్వవిద్యాలయాల్లో జాన్ రచనలు పాఠ్య గ్రంథలుగా ఉండటం అరుదైన విషయం. అవిద్య, పేదరికం, మద్యపానం, అధిక జనాభా, కుటుంబ నియంత్రణ, అవినీతి, లంచగొండితనం, వరకట్నం, మహిళాభ్యుదయం, దళితుల సంక్షమం, కులనిర్మూలన, దేశభక్తి లాంటి అంశాలపట్ల ప్రజల్లో సదావగాహన కల్పించడానికి కవిత్వం ద్వారా జాన్ కృషి చేశాడు. అభ్యుదయ కవితా ప్రభంజనం తీరం దాటుతున్న సాహిత్య సందర్భంలో కవిగా రంగప్రవేశం చేసిన మల్లవరపు జాన్, అస్తిత్వ ఉద్యమాలు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్న సందర్భంలో కన్ను మూశాడు (2006 ఆగస్ట్ 12).

ఈ నాలుగు దశాబ్దాల్లో సాగిన సామాజిక ఉద్యమాల మౌలిక ఆశయాలను ప్రతిభావంతంగా జాన్ అక్షరబద్ధం చేశాడు.

## బాదల్గాం గ్రామ సర్పంచ్ మమత నర్సింహులను ఘనంగా అభినందించిన మానవహక్కుల సంస్థ నాయకులు



నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోని బాదల్గాం గ్రామ నూతన సర్పంచ్ మమత నర్సింహులును నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, న్యాల్కల్ మండల అధ్యక్షులు బి. నవీన్, బి. రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామానికి చెందిన విజయ్ కలిసి సర్పంచ్‌ను అభినందించారు. నూతనంగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, గ్రామాభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.అలాగే మహారాష్ట్ర రాష్ట్రం పూణే నగరంలో నిర్వహించిన జాతీయ స్థాయి వర్క్ షాప్ కార్యక్రమంలో సర్పంచ్ మమత నర్సింహులు పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామస్థాయి సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్?ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.గ్రామాభివృద్ధి, సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రజాప్రతినిధులు మరియు సామాజిక సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. బాదల్గాం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగగా, గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

**పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్**
**ఉగ్రవాద నిర్మలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ**



ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీ బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# వందేభారత్‌లో బిన్నంగా టిక్కెట్ క్యాన్సిలేషన్ రూల్

**నాలుగు గంల ముందు వరకు నో రిటర్న్**

దేశంలో వందేభారత్ స్లీపర్ రైలు ఎట్టకేలకు పట్టాలెక్కింది. ఈ నేపథ్యంలో ఈ రైలు టికెట్లకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ కీలక ప్రకటన చేసింది. టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనలను కఠినతరం చేసింది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ రైలు టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. సాధారణ రైళ్లలో చివరి 4 గంటల వరకు టికెట్ రద్దు చేసినా పాక్షికంగా టికెట్ డబ్బులు వెనక్కి వస్తాయి. వందేభారత్ స్లీపర్ రైలులో మాత్రం అలా కాదు. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ సమయం ఉంటే టికెట్ రద్దు చేసినా ఒక్క రూపాయి కూడా వెనక్కి ఇవ్వరు. ఈ మేరకు రైల్వే పాసింజర్స్ రూల్స్, 2015ను సవరించారు. 72 గంటల కంటే ముందు రద్దు చేస్తే టికెట్ ధరలో 25శాతం కోత విధిస్తారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

మొదటి పేజీ తరువాయి

గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ÷ల్లెను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల

# ప్రియుడితో కలిసి భర్త హత్య.. భార్య సహా ముగ్గురు నిందితులు అరెస్టు

మొదటి పేజీ తరువాయి

అనకాపల్లి పట్టణం: ప్రియుడితో అక్రమ సంబంధం కొనసాగించేందుకు అడ్డుగా ఉన్న భర్తను హత్య చేయించింది భార్య. ఈ ఘటన అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం తురువోలు గ్రామంలో జరిగింది. ఈ కేసుకు సంబంధించి మృతుడి భార్య సహా ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనకాపల్లి డీఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రావణి వివరాలు వెల్లడించారు.

డీఎస్పీ మాట్లాడుతూ.. "తురువోలుకి చెందిన దేగల చిన్న, కొండమ్మకు 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి 12 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. చిన్న, అతని భార్య కొండమ్మ 2024లో వాకపల్లి గ్రామస్థులతో కలిసి తెనాలిలో కూలీ పనికి వెళ్లారు. ఇక్కడ కొండమ్మకు మేస్త్రీ గణేశ్‌తో పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ విషయం తెలుసుకున్న భర్త చిన్న.. కొండమ్మను తీసుకొని స్వగ్రామానికి వచ్చేశాడు. అయినా తరచూ కొండమ్మ.. గణేశ్‌తో ఫోన్లో మాట్లాడుతుండడంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి.

ఈ నేపథ్యంలో చిన్నను అడ్డుతప్పించుకోవాలని భార్య కొండమ్మ భావించింది. విషయాన్ని ప్రియుడికి చెప్పడంతో ఈనెల 14న తెనాలి నుంచి గణేశ్, అతడి బంధువు శివకుమార్ చోడవరం వచ్చారు. చిన్న.. ద్విచక్ర వాహనంపై తురువోలు వస్తుండగా దారిలో గణేశ్, శివకుమార్ దాడి చేసి తలపై తీవ్రంగా గాయపరిచి హత్య చేశారు. హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని ప్రయత్నించారు. పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేయడంతో అసలు విషయం బయటపడింది" అని డీఎస్పీ వివరించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన భార్య కొండమ్మ, ప్రియుడు గణేశ్‌తో పాటు హత్యకు సహకరించిన శివకుమార్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రావణి తెలిపారు.

# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు..

మొదటి పేజీ తరువాయి

ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

కశ్మీర్‌పై సూచనలు.. పోలండ్ మంత్రికి జైశంకర్ చురకలు

ఇరాన్- అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.

# జ్యూరిక్‌లో మంత్రి నారా లోకేశ్‌కు ప్రవాసాంధ్రుల ఘనస్వాగతం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్ఆర్ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

# ప్రయాణికుల ఫిర్యాదుపై స్పందించిన మంత్రి మండిపల్లి

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో విజయవాడ, విశాఖ వైపు బస్సులు లేవంటూ ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈటీవీలో వచ్చిన స్క్రోలింగ్‌పై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించారు. డీపీటీఓతో ఫోన్‌లో మాట్లాడారు. విజయవాడ, విశాఖకు అదనపు బస్సులు ఏర్పాటు చేశామని అధికారులు వివరణ ఇచ్చారు. అదేవిధంగా నిన్న రాత్రి హైదరాబాద్‌కు వెళ్లిన బస్సులు తిరుగు ప్రయాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇవాళ సాయంత్రం 10 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. చుట్టుపక్కల డిపోల నుంచి బస్సులు తరలించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ, విశాఖ, హైదరాబాద్ వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# భారత్ కోకింగ్ కోల్ బంపర్ లిస్టింగ్..

మొదటి పేజీ తరువాయి

దీంతో బంపర్ లిస్టింగ్‌ను ముందే ఊహించారు. అందుకు తగ్గట్టే లిస్టింగ్‌లో అదరగొట్టింది.

రికార్డు పరుగులు.. రూ.3 లక్షలు దాటిన కిలో వెండి

1972లో భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటైంది. జారియా (ఝూర?ండ్), రాణిగంజ్ (పశ్చిమ బెంగాల్)లోని కోల్ మైన్స్ నుంచి కోకింగ్ కోల్‌ను సరఫరా చేస్తోంది. కోల్ ఇండియా వాల్యూ అన్‌లాక్‌లో భాగంగా అనుబంధ సంస్థలో వాటాలను ప్రభుత్వం విక్రయించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ాఖీూ) ద్వారా కోల్ ఇండియా 46.57 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించింది. మరోవైపు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా నష్టంతో 83,039.21 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 165 పాయింట్ల నష్టంతో 25,529.25 వద్ద కొనసాగుతోంది.

# విధ్వంస పాలన క్రెడిట్ జగన్‌ది.. విజనరీ క్రెడిట్ చంద్రబాబుది: నిమ్మల



పాలకొల్లు: ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను జగన్ దారి మళ్లిస్తే.. దళితులు, క్రైస్తవులు, మైనార్టీల సంక్షమమే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో రూ.కోటి 80 లక్షలతో క్రైస్తవ శ్మశాన వాటిక సుందరీకరణ, అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "అధికారం దక్కలేదనే పగతో వైకాపా నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. విధ్వంస పాలన క్రెడిట్ జగన్‌ది.. విజనరీ క్రెడిట్ చంద్రబాబుది" అని నిమ్మల పేర్కొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం

**- లేబర్ కోడ్స్ విబి రాంజీ చట్టం విద్యుత్తు సవరణ బిల్లు జాతీయ విత్తన బిల్లు రద్దుకై ఐక్య ఉద్యమాలు నిర్మిస్తాం.**

**- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యవసాయకురుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్యవేదిక ద్వారా పోరాటాల నిర్మించి ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి హెచ్చరించారు సోమవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి అనంతరం పాత బస్టాండ్ సెంటర్లో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారులు ఉన్న బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ చట్టాలను చేసిందని తెలిపారు అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అదా అని అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతుంది వాళ్ళకి లాభాలు కట్టబెట్టడం కోసం పోరాడి సాధించుకున్న 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎనిమిది గంటల పని విధానం వీటితో పాటు ఉన్న 29 కార్మిక చట్టాలను కార్మిక వర్గానికి ఆయు పట్టుకున్న వాటిని రద్దుచేసి వాటి స్థానంలో పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులకి లాభాలు వచ్చే విధంగా ఈ చట్టాలలో మార్పు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను తెచ్చిందన్నారు వీటి ఫలితంగా సంపద సృష్టించే కార్మిక వర్గం శ్రమను యజమానానికి అప్పనంగా కట్టబెట్టడమే తప్ప మరొకటి లేదు కార్మికుడు పని చేసి వేతనాలను అడగకుండా యజమాని దయాదాక్షణలమీద ఆధారపడి పని చేయాలి తప్ప చట్టాలంటూ వాటిని పట్టుకొని పోరాటాలు సమ్మెలు సంఘాలు పెట్టుకొని పిఎఫ్ ఈఎసచవతీతీచ పనిగంటలు కనీస వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్ పర్మినెంట్ పని పర్మినెంట్ ఉద్యోగమంటూ ఉండకుండా ఈ కోడ్ లో పొందుపరిచారని కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసవగా మార్చడం కోసమే చట్టాలలో మార్పు చేశారన్నారు ఇవి చాలదంటూ మరోవైపు రైతాంగం పై భారమేయడానికి జాతీయ విత్తన బిల్లును తెచ్చిందని దీంతో మల్టీ నేషనల్ కంపెనీలు కార్పొరేట్ శక్తులు తమ విత్తనాలని ప్రపంచవ్యాప్తంగా సిండికేట్ అయి భారతదేశానికి తక్కువ సుంకాలతో దిగుమతి చేయించుకొని రైతాంగానికి కట్టబెట్టాలని చూస్తున్నారు దీని ఫలితంగా పంట పండిన




పండకపోయినా రైతు నష్టపోవాల్సిందే తప్ప మొలకెత్తని విత్తనాలపై పంట దిగుబడి రాని వాటిపై కోర్టుకెళ్లి నష్టపరిహారం అడిగేటువంటి వీలు లేకుండా ఈ నూతన విత్తన చట్టంలో చేశారన్నారు విద్యుత్ సవరణ చట్టాన్ని కూడా రైతులపై భారం పోవడానికి ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ పైన ఆధిపత్యం లేకుండా పోయింది నేడు చట్టం రూపొందించి రాష్ట్రాలపై అధికారం చెలాయించడానికి విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ నూతన విద్యుత్ బిల్లు తెచ్చింది ఫలితంగా స్మార్ట్ మీటర్లు పెట్టి సెల్ఫోన్ టీవీలు రీఛార్జి చేసుకున్న మాదిరిగా రాబోయే కాలంలో కరెంటును కూడా రీఛార్జి చేసుకునే పద్ధతి వస్తుందని ఇది చాలా నష్టదాయకమని ఆయన అన్నారు అలాగే గ్రామీణ ప్రాంతంలో 100 రోజుల ఉపాధి పథకాన్ని నీరుగారిచే విధంగా చట్టాన్ని రద్దు పరచ దాని స్థానంలో పథకం పేరుతో వి బి జి రామ్ జి కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి 90% కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను 60 శాతానికి కుదించి రాష్ట్రాలకు 40 శాతం వాటాను పెట్టి రాష్ట్ర వాటా 40 శాతం నిధులు ఉపాధికి కేటాయించకపోతే కేంద్రం కూడా చేతులు దులుపుకునే దానికి రాను రాను ఉపాధి హామీ పని లేకుండా చేయడానికి కుట్రపడ్డారని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా కార్మికుల రైతుల వ్యవసాయ కూలీల లకు నష్టం వాటిల్లే చట్టాలను వెనక్కి తీసుకోకపోతే కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని తప్పకుండా దింపుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగర వెంకట్ మావోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుంచనకోట గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ సిఐటియు జిల్లా అధ్యక్షులు సంబబోయిన ఎల్లయ్య సిఐటియు జిల్లా కోశాధికారి గొడ్డు బర్ల భాస్కర్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిలు చొప్పరి రవికుమార్ సింగిరెడ్డి చంద్రారెడ్డి మామిడాల కనకయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చందులపురం తిరుపతిరెడ్డి రైతు సంఘం జిల్లా ఉపాధశ్రీనివాస బద్దిపడే కృష్ణారెడ్డి రైతు సంఘం సహాయ కార్యదర్శి తిప్పారం శ్రీనివాస్ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన జిల్లా సహాయ కార్యదర్శి జాలీగాపు శిరీష ఎసచవతీతీచఫచవతీతీచ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి బత్తుల అభిషేక్ బాన్, ఆముదాల రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వతేజ కళాశాలలో శ్రీరామరక్ష పుస్తకాలు పంపిణిని

**- లోక కల్యానార్థం శ్రీరామరక్ష స్తోత్రాన్ని పారాయణ చేయండి**

**- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**




భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాలను సోమవారం నాడు విశ్వతేజ కళాశాలలో పంపిణి కార్యక్రమం చేపట్టారు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. రామనామం విశిష్టత, దాని గొప్పతనాన్ని అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వతేజ కళాశాల ప్రిన్సిపాల్ కొడారి రాజు పాల్గొని శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాన్ని అందుకొని అనంతరం మాట్లాడుతూ లోక కల్యాణర్థం శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకం ప్రతిరోజు పారాయణం చేయాలన్నారు. శ్రీరాముడు లోకానికి ఆదర్శ పురుషుడన్నారు. శ్రీరాముని జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు చదవాలన్నారు. రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనంతవరం శ్రీనివాస్ అధ్యాపకులు బి. చందు, డి. బాలయ్య, పి. శ్రీనివాస్ రెడ్డి, ఏ జలపతి, సి. శుషీల్, బి. భాస్కర్, పి. మల్లారెడ్డి, కే. ప్రవీణ్ పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందించే ఆలోచన ప్రభుత్వానికి లేదు...!

**- బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్**

కాళేశ్వరం జలాలను రంగనాయక సాగర్ ద్వారా రైతులకు సాగునీటిని విడుదల చేయాలని బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని అన్నారు.గతంలో బిఆరెస్ ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు వరి నాట్లు వేసే కంటే ముందే కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు, చెక్ డ్యాములు నింపి రైతులకు ఇబ్బంది లేకుండా



పంటలు సకాలంలో పండే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు.మండలంలో చాలా గ్రామాలకు మధ్య మధ్యలో ఆగిపోయిన పంట కాలువల నిర్మాణానికి, భూసేకరణకు తక్షణమే నిధులు విడుదల చేసి కాలువల నిర్మాణం పూర్తి చేయాలని,చంద్లపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరాచేసి వ్యవసాయానికి ఇబ్బందికలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.రైతులకు సకాలంలో సరిపడే యూరియా అందుబాటులో ఉంచాలన్నారు.రైతు బీమా ఇప్పటి వరకు కూడా అందించలేదని, గత రెండేళ్లలో ఎవరికి కూడా రైతు బీమా అందించని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు.చెరువులల్లో వెంటనే చేప పిల్లలను విడుదల చేసి మత్స్యకారులకు ఉపాధి కల్పించాలన్నారు. రైతు భరోసా నిధులు వెంటనే జమ చేయాలని లేని పక్షాన రైతులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పంపరి కనకయ్య, ఫాక్స్ మాజీ ఛైర్మన్ ములకల కనకరాజు, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య ,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర , నాయకులు కొండం రవీందర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్ , ములకల కుంటయ్య, మొండయ్య, వైకుంఠం, దేవయ్య, ఏలేటి రాజిరెడ్డి, పెంద్యాల బాలయ్య, సంతోష్ , బంక పోచయ్య, నముండ్ల హరీష్, పుచ్చకాయల సురేందర్ రెడ్డి, నునుగొప్పుల బాలయ్య, యువజన విద్యార్థి నాయకులు చెట్టుపల్లి భానుచందర్, మన్నె ఆనంద్, ఎదుల్ల రాజిరెడ్డి, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన ఐఏఎస్ ఆఫీసర్:




మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసిన ఐఏఎస్ ఆఫీసర్ జోనల్ కమిషనర్ సంచిత్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. మల్కాజ్గిరి డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరారు. మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ గా నియమించినందుకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ.కే మురుగేష్ స్థానిక నాయకులు ఇప్పల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల కు అధికారుల సన్మానం...



నూతనంగా ఎన్నుకోబడిన నూతన సర్పంచుల కు తూప్రాన్ ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి ఘనంగా సన్మానించి వారికి పలు విషయాల పట్ల అవగన కల్పించారు.మండల పరిధిలోని మనోహరబాద్ రైతు వేదికలో సోమవారం నాడు నిర్వహించిన ఈ సభకు ఆయా గ్రామాల సర్పంచులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచి కందల రాజనర్సింహా మాట్లాడుతూ గ్రామ అభివృధి సర్పంచి చేతిలోనే ఉంటదియని అన్ని విధాలుగా గ్రామాన్ని ముందుకు తీసుకెల్తమని తెలిపారు.

# ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు, జోనల్, డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు చేసిన సిందం శ్రీకాంత్ యాదవ్.



హైదర్‌నగర్ చెరువు తీవ్ర నిర్లక్ష్యానికి గురై చెత్త, మలినాలు, కలుపు మొక్కలతో నిండిపోయి దోమల పెంపక కేంద్రంగా మారిందని, దోమల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు




పట్టించుకోవడంలేదని, దీనిపై జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్ జోనల్ కమిషనర్, ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లకు ఫిర్యాదు అందజేశారని బీఆర్?ఎస్ నాయకుడు సిందం శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేక,చెరువు నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం వల్ల హైదర్?నగర్, రామ్ నరేష్ నగర్, బృందావన్ కాలనీ, పరాంత్ నగర్, నందమూరి నగర్ తదితర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దోమల బెడద కారణంగా ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల భయంతో జీవించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.సాయంత్రం 5 గంటల తరువాత బయటకు రావడం కూడా కష్టంగా మారిందని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా జీహెచ్?ఎంసీ అధికారుల నుంచి స్పందన లేకపోవడం బాధాకరమని విమర్శించారు.ఈ సందర్భంగా జోనల్, డిప్యూటీ కమిషనర్లను ఉద్దేశించి హైదర్?నగర్ చెరువును తక్షణమే శుభ్రం చేయాలని, చెత్త, కలుపు మొక్కలను తొలగించి యాంటీ లార్వా చర్యలు, ఫాగింగ్ కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని గట్టిగా డిమాండ్ చేశారు.అధికారులు ఇకనైనా బాధ్యతగా స్పందించకపోతే, ప్రజలతో కలిసి బీఆర్?ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు చేపడతామని, అవసరమైతే పై అధికారులను ఆశ్రయించి న్యాయపరమైన చర్యలకు కూడా వెళ్తామని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఏదైనా వ్యాధులు ప్రబలితే, అందుకు సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నక్క శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, షేక్ షరీఫ్, సాదా రమేష్ ,సాధ దానయ్య, సాద రాజు, యాదుళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కాముల బేబీ సరోజిని దశదిన ఖర్మ కార్యా క్రమంలో పాల్గొన్న ప్రముఖులు..



శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని ముక్కాముల బేబీ సరోజిని ఇటీవల నిర్యాణం చెందారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఎస్టేట్ లో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికిశేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , బాలింగ్ యాదగిరి గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ,వెంకటేశ్వరరావు, మహేందర్ ముదిరాజ్ , నాని, వంశీ, గోకినేపల్లి రమేష్, వినోద్, వినయ్ తదితరులు, అలాగే కుటుంబ సభ్యులు బాబ్జీ , వల్లభనేని సత్యనారాయణ , సుధీర్ బాబు కలిసి మియాపూర్ ఎసచవతీతీచర్ ఎస్టేట్స్ ను సందర్శించి, పటానికి నివాళులు అర్పించారు.శోకతప్త కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అండగా నిలిచారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, శాంతి, మనోబలాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ముక్కాముల బేబీ సరోజిని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# మూడి చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పోతారం గ్రామంలో



మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోతారం గ్రామంలో కొత్త మున్సిపాలిటీల అభివృద్ధి సహాయం లో భాగంగా సిసి రోడ్ల నిర్మాణం కొరకు సుమారుగా 50 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగినది మరియు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పట్టాలు లబ్ధిదారులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు మరియు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు దామోదర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, హరి మోహన్ రెడ్డి, , మదన్ మోహన్ రెడ్డి,వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, రతనాల మహేష్, బసవ రెడ్డి, జైపాల్ రెడ్డి.కొండ నరసింహులు, పాండు, బాలకృష్ణ,నరేష్, వెంకటేష్, రవీందర్ రెడ్డి శ్రీశైలం యాదవ్, శేఖర్,శ్రీకాంత్ గౌడ్, రవీందర్ రెడ్డి రవి శిల్పా యాదగిరి, గుడి చైర్మన్ ప్రసాద్ నరసింహులు, నాగి రెడ్డి, రుక్మా రెడ్డి మరియు లబ్ధిదారులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోతారం విలేజ్ అధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ గారికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలిపారు.అభివృద్ధి అంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలందరూ ఎంతో సంతోషిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు

# అస్తిత్వ పోరాటం ఓ నాటకం.. ఎంఆర్ శ్రీనివాసరావు

- సికింద్రాబాద్ ను భక్షించింది ఎవరో ప్రజలకు తెలుసు..
- సికింద్రాబాద్ ప్రజాప్రతినిధులుగా సేవకంటే, సంపాదించుకుందే ఎక్కువ..?
- రాజకీయ పబ్బం కోసమే సికింద్రాబాద్ అస్తిత్వం అంటూ కపట నాటకాలు..
- గ్రేటర్ హైదరాబాద్ ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది.. సి ఎం రేవంత్ రెడ్డి మాత్రమే..
- ప్రభుత్వ లీజు ల్యాండ్ భూములపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణ చేపట్టాలి..

సికింద్రాబాద్ అస్తిత్వం తొలగిస్తున్నారంటూ మాజీ మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలపై ఎంఆర్ శ్రీనివాసరావు ఘాటుగా స్పందించారు. "అస్తిత్వం అంటే ఏమిటో కూడా తెలియకుండా బీఆరచవతీతీచస్ పార్టీ నాయకులు రాజకీయ ఉనికి కోసం నాటకాలు ఆడుతున్నారు" అంటూ ఆయన తీవ్ర విమర్శలు చేశారు. సికింద్రాబాద్ నగరం చరిత్ర, సంస్కృతి, ప్రజల జీవన విధానం మీద ఎలాంటి అవగాహన లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే అస్తిత్వం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎంఆర్ శ్రీనివాసరావు మండిపడ్డారు. అస్తిత్వం తొలగిపోతుందంటూ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నవారే గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు సికింద్రాబాద్ అభివృద్ధిని విస్మరించారు" అని ఆయన గుర్తు చేశారు.మాజీ మంత్రుల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉండడంతోపాటు వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నాయని, ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక అస్తిత్వం అనే పదాన్ని ఆయుధంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. సికింద్రాబాద్ ప్రజలకు కావాల్సింది రాజకీయ డ్రామాలు కాదని, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, పారదర్శక పాలన అని స్పష్టం



చేశారు.బీఆరచవతీతీచస్ పార్టీ నాయకులు నిజంగా సికింద్రాబాద్ అస్తిత్వం గురించి ఆలోచిస్తే గత పాలనలో మీరు చేసిన బాధ్యతారాహిత్యానికి, నిర్లక్ష్యానికి సమాధానం చెప్పాలని కోరారు. కెసిఆర్, కేటీఆర్ ముందు మీ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రజలను మభ్యపెట్టే వ్యాఖ్యలు మానుకోవాలని మీ పాలనలో సికింద్రాబాద్ ఎంతో నష్టపోయిందని అభివృద్ధి అనే మాటకు చాలా దూరమైందని ఎంఆర్ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ లో కోట్ల విలువచేసే లీజ్ ల్యాండ్ భూములు (ప్రభుత్వ భూములు) మీ హయాంలో కనుమరుగైనయని అప్పుడు గుర్తుకు రాలేదా అస్తిత్వం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని గుర్తించి దానిని ఎలా తప్పించాలో అర్థం కాక ప్రజల సేవ మరిచిపోయి కేవలం సబ్జెక్టు లేని అస్తిత్వం అనే పదాన్ని పట్టుకొని రగడ చేయడాని ప్రజలు గమనిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి ప్రభుత్వ లీజ్ ల్యాండ్ భూములపై విచారణ చేపిస్తే ఎవరు సికింద్రాబాద్ ను దోచుకున్నారో ప్రజలకు తెలుస్తుంది అన్నారు. సికింద్రాబాద్ ప్రజలు మాటలకే కాదు, పనులకు మాత్రమే విలువ ఇస్తారని అస్తిత్వం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఎం.ఆర్ హెచ్చరించారు.

# డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి కి శుభాకాంక్షలు

- నూతన డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన నాగారం బిఆరచవతీతీచస్ నాయకులు..



ఘట్కేసర్ సర్కిల్ కు గత నెల నూతన డిప్యూటీ కమిషనర్ గా అల్లూరి వాణి రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం నాగారం డివిజన్ పరిధిలోని బిఆరచవతీతీచస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా నాగారం ప్రజా ప్రతినిధిలు మాట్లాడుతూ.. గతంలో నాగారం మున్సిపల్ కమిషనర్ గా అల్లూరి వాణి రెడ్డి విధులు నిర్వహించిన ఆనవాళ్లను గుర్తుచేసుకుంటూ అదేవిధంగా గ్రేటర్ పరిధిలోకి విలీనం చేసిన నాగారం వార్డు అభివృద్ధికి కృషి చేయాలని డిప్యూటీ కమిషనర్ కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బి ఆరచవతీతీచస్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్,మాజీ కౌన్సిలర్ అన్నం రాజు లావణ్య శ్రీనివాస్, శ్రీనివాస్,కృష్ణా రెడ్డి, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 05 గురికి 50,000/- వేల జరిమానా

- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 09 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 45,000 రూపాయల జరిమానా
- మొత్తం జరిమానా 95,000/- డబ్బులు
- మద్యం సేవించి వాహనాలు నడపవద్దు
- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు

గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 05 గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 గురికి 50,000/- రూపాయల జరిమానా విధించారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన (09) మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 45,000/- ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి,




ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు లు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పెద్దవాగు ప్రాజెక్టులో రొయ్య పిల్లల పెంపకం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి గ్రామపంచాయతీ పెద్దవాగు ప్రాజెక్టులో లక్ష రొయ్య పిల్లలను పెంపకానికి వదలడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, గుమ్మడవల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం శ్రీదేవి, కోయరంగాపురం పంచాయతీ సర్పంచ్ సోయం చిన్న గంగమ్మ, గుమ్మడవల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్కే బాబా, కోయ రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు అర్జున్, గుమ్మడివల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నా రెడ్డి, శివరాసి సురేష్, ఎస్ కే యాకుబ్, భాస్కర రావు, నక్కన బోయిన సత్యనారాయణ, గోలి రమేష్ రెడ్డి, మడకం భీముడు, మర్రి అప్పారావు, శంకరం, సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యువ న్యాయవాది కొనకళ్ళ అంకితను సత్కరించిన : సోయం వీరభద్రం

- విద్య ద్వారానే సమాజంలో మంచి గౌరవం వస్తుంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో ఇటీవలె ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో విజయం సాధించిన కొనకళ్ళ అంకితను అశ్వారావుపేట నియోజకవర్గం భారత రాష్ట్రం సమితి నాయకులు సోయం వీరభద్రం వారి స్వగృహంము వద్ద ఘనంగా శాలువతో సన్మనించారు. ఈ సంధర్భంగా సోయం వీరభద్రం మట్లాడుతు గ్రామానికీ చెందిన అంకిత ఆల్ ఇండియా బార్



కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడం హర్షం వ్యక్తం చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాద రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అని సోయం వీరభద్రం అన్నారు. అనంతరం అంకిత తల్లిదండ్రులు కొనకళ్ళ శ్రీనివాసరావు - విజయలక్ష్మి దంపతులను సత్కరించారు. అనంతరం అశ్వారావుపేట మండలం బిఆరచవతీతీచస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జురి వెంకన్నబాబుని వారి ఇంటి వద్ద పరామర్శించి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసు కున్నారు. తరువాత ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో తిరుమలకుంట గ్రామ పంచాయితీ నుండి బిఆరచవతీతీచస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన మాడి ముత్యాలరావుని వారి ఇంటి వద్ద కలిసి ఓటమి గల కారణాలు విశ్లేషణ చెశారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలి అని వారికి మనో ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు బొల్లికొండ చెన్నారావు, జుజ్జురి సత్యనారాయణ, బిఆరచవతీతీచస్ పార్టీ యువజన నాయకులు పానుగంటి చెన్నారావు, దాసరి రాజా, సిరి బత్తుల శ్రీనివాసరావు, కోర్సా జోగారావు, పోతురాజు, మొడియం పుల్లయ్య, కుర్సం వెంకటేష్, దెరంగుల చిన్నబాబు, రామకృష్ణ, మడకం ముత్యాలరావు, మధులత, మాడి సీత అశ్వారావుపేట నియోజకవర్గ యువ రాజకీయ నాయకులు వాడే వీరస్వామి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నగర్ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ ప్రారంభం:



మల్కాజ్గిరి వినాయక నగర్ కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులలో వేగవంతంగా పూర్తి చేయాలి నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. వినాయక నగర్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాము అని ఆమె తెలియజేశారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# నూతన తహశీల్దార్ రామ్ నరేష్ యాదవ్‌ను కలిసిన యాదవ సంఘం నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రామ్ నరేష్ యాదవ్ ను సోమవారం యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు తహశీల్దార్?ను శాలువాతో సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సమర్థుడైన అధికారిగా పేరున్న రామ్ నరేష్ యాదవ్ దమ్మపేట మండలానికి రావడం సంతోషకరమని, వారి హయాంలో భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు త్వరితగతిన అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధికి పరిపాలన పరంగా అధికారులకు తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. తమను కలిసిన నాయకులకు తహశీల్దార్ రామ్ నరేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుతూ నిబంధనల ప్రకారం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు జోనుబోయిన శ్రీను, మాజీ జడ్పీటీసీ దొడ్డకుల రాజేశ్వరరావు, జిల్లా యాదవ సంఘం నాయకులు యారగోర్ల రాధాకృష్ణ, రాసురి వేణు, నూనె శ్రీనివాసయాదవ్, సాయిల నర్సి, లాయర్ భవాని కృష్ణ యాదవ్, తాళ్ళ శంకర్ యాదవ్, పాకనాటి శ్రీనివాస్ యాదవ్, సుబ్బారావు, కొప్పుల పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149